# రాంగ్ రూట్..యమ డేంజర్

**- ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు**
**- మల్కాజ్‌గిరి సీపీ బి.సుమతి హెచ్చరిక**
**- మల్కాజ్‌గిరి కమిషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు**
**- ఒకే రోజు 3,142 కేసులు నమోదు**
**- రూ.38.54 లక్షల జరిమానా విధింపు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే18:** కొద్ది నిమిషాల సమయాన్ని ఆదా చేయాలనే ఆరాటం.. నిబంధనలను బేఖాతరు చేస్తూ షార్ట్‌కట్‌ల వైపు వెళ్లే నిర్లక్ష్య వైఖరి చివరకు నిండు ప్రాణాలను బలితీసుకుంటోంది.నగర రహదారులపై నిత్యం నిలువు దోపిడీగా మారిన 'రాంగ్ సైడ్' డ్రైవింగ్,ప్రమాదకర ప్రయాణాలపై మల్కాజ్‌గిరి కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు.నిబంధనలు ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపే వారి ఆటకట్టించేందుకు సోమవారం కమిషనరేట్ పరిధిలో భారీ ఎత్తున ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు.మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి,ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీసీపీలు, ఏసీపీల పర్యవేక్షణలో సిబ్బంది ప్రధాన కూడళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.







### ఒక్క రోజే భారీ వేటు:

ఈ ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు భారీగా కేసులు నమోదు చేశారు.కేవలం ఒక్క రోజులోనే 3,142 కేసులు నమోదు చేయగా ఉల్లంఘనులకు ఏకంగా రూ.38,54,700 జరిమానా విధించినట్లు అధికారులు వెల్లడించారు.అనుమతించిన దిశకు వ్యతిరేకంగా (రాంగ్ సైడ్) రావడం,ప్రమాదకరమైన రీతిలో ఓవర్‌టేక్ చేయడం,ఆకస్మికంగా లేన్లు మారడం,జిగ్-జాగ్ డ్రైవింగ్,యూ-టర్న్‌లు తీసుకోకుండా షార్ట్‌కట్‌ల కోసం రోడ్లపైకి దూసుకురావడం వంటి వీరవిహారాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తీవ్రంగా స్పందించాయి.

### ప్రాణం కంటే ఏదీ ముఖ్యం కాదు:

రాంగ్ సైడ్ డ్రైవింగ్ అనేది కేవలం ఒక ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘన మాత్రమే కాదు అది తోటి

| Malkajgiri Commissionerate Special Drive Cases Dt: 18.05.2026. | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| S.No | Police station | Wrong side violation (Contact) | | Wrong side violation (Non-Contact) | | Grand Total | |
| | | Cases | Amount | Cases | Amount | Total Cases | Total Amou |
| 1 | Malkajgiri Tr PS | 84 | 100800 | 87 | 105400 | 171 | 206200 |
| 2 | Gopalpuram Tr PS | 117 | 143900 | 541 | 673700 | 658 | 817600 |
| 3 | Jawaharnagar Tr PS | 148 | 181100 | 244 | 299300 | 392 | 480400 |
| 4 | Trimulgherry Tr PS | 196 | 242700 | 132 | 165400 | 328 | 408100 |
| 5 | Alwal Tr PS | 158 | 196100 | 81 | 101700 | 239 | 297800 |
| 6 | Begumpet Tr PS | 197 | 236700 | 136 | 164700 | 333 | 401400 |
| | Zone- I | 900 | 1101300 | 1221 | 1510200 | 2121 | 261150 |
| 1 | LB Nagar Tr PS | 106 | 128200 | 208 | 252600 | 314 | 380800 |
| 2 | Vanasthalipuram Tr PS | 95 | 117000 | 218 | 267600 | 313 | 384600 |
| 3 | Uppal Tr PS | 27 | 32900 | 110 | 132500 | 137 | 165400 |
| 4 | Kushaiguda Tr PS | 84 | 101800 | 34 | 40800 | 118 | 142600 |
| 5 | Ghatkesar Tr PS | 52 | 62900 | 87 | 106900 | 139 | 169800 |
| | Zone- II | 364 | 442800 | 657 | 800400 | 1021 | 124320 |
| | Total | 1264 | 1544100 | 1878 | 2310600 | 3142 | 385470 |

Sections:
Wrong side Driving & Dangerous Driving - 119/177,179, 184 MV Act

ప్రయాణికుల, పాదచారుల ప్రాణాలకు నేరుగా విసిరే సవాల్.ఇలాంటి బాధ్యతారాహిత్య చర్యల వల్లే ఎదురెదురు ఢీకొనే ఘోర ప్రమాదాలు (హెడ్-ఆన్ కొలిజన్స్) జరిగి అమాయకులు బలవుతున్నారు. రోడ్డుపై కొన్ని నిమిషాలు ఆదా చేసుకోవడం కోసం ప్రాణాలను పణంగా పెట్టడాన్ని ఎంతమాత్రం సమర్థించలేం. వాహనదారులు తప్పనిసరిగా క్రమశిక్షణ పాటించాలి. రాబోయే రోజుల్లోనూ ఈ తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయి అని కమిషనర్ ఆఫ్ పోలీస్, మల్కాజ్‌గిరి బి.సుమతి, ఐపీఎస్ హెచ్చరించారు.

### బాధ్యత మరిచితే..కటకటాలే:

రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరి ఉమ్మడి బాధ్యత అని ట్రాఫిక్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. వాహన దారులు కేటాయించిన మార్గాల్లోనే ప్రయాణించాలని, సరైన యూ-టర్న్‌లను మాత్రమే ఉపయోగించాలని, లేన్ క్రమశిక్షణ పాటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించకపోతే, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలలో ఉచిత ప్రవేశాలు

**● ప్రధానోపాధ్యాయురాలు జె.లక్ష్మి నరసమ్మ**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే18:**తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో హన్మకొండలోని ప్రగతినగర్ సబ్‌స్టేషన్ పరిధి, మయూరి గార్డెన్ లైన్‌లో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రధానోపాధ్యాయురాలు జె.లక్ష్మి నరసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ఈ పాఠశాలలో కేవలం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుకునే బధిర (వినబడని,మాట్లాడలేని) విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.ఇక్కడ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు 10వ తరగతి వరకు ఉచిత బోధనతో పాటు ఉచిత హాస్టల్ వసతిని కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.అర్హులైన విద్యార్థులు ఈ నెల (మే) 15వ తేదీ నుండి వచ్చే నెల జూన్ 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అడ్మిషన్ కోరేవారు దరఖాస్తుతో పాటు వికలాంగుల సదరం సర్టిఫికేట్,యూడీఐడీ కార్డ్, ఆధార్ కార్డ్, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డ్, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.ఇతర పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయంలో నేరుగా గానీ లేదా 9440739423, 8801117608, 9866673486 ఫోన్ నెంబర్లలో గానీ సంప్రదించవచ్చని హెచ్‌ఎం లక్ష్మి నరసమ్మ తెలిపారు.

# గై మల్లయ్య మృతదేహానికి పూల మాలవేసి నివాళు లర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**● జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ మే 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గై మల్లయ్య మృతి చెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్, చల్ల శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు పడాల రవి, మెండే రవి, పడాల రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ జమండ్ల రాములు, మండల నాయకులు ఎస్సి సెల్ ఉపాదక్షులు బిర్రు చందర్,పడాల సురేందర్ పడాల శ్రీనివాస్, వేణు తదితరులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రతి వాహనాన్ని క్షుణ్ణముగా తనిఖీ చేయాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 18:** విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలనే జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని బయ్యారం మండలంలోని నామాలపాడు చెక్‌పోస్ట్‌ను ఎస్పి సందర్శించారు. చెక్‌పోస్ట్ వద్ద అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, వాహనాల తనిఖీ విధానం,విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులతో ఎస్పీ పలు సూచనలు చేస్తూ అక్రమంగా పశువుల తరలింపును పూర్తిగా అడ్డుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా రేడియం జాకెట్లు ధరించాలని, టార్చ్ లైట్లు, బ్యారికేడ్లు మరియు కమ్యూనికేషన్ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా సమన్వయంతో పనిచేయాలని, స్థానిక పోలీస్ స్టేషన్‌లతో నిరంతరం సమాచారం పంచుకోవాలని తెలిపారు. పశువుల రవాణాకు సంబంధించిన సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరగేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమము

**● ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్ఏఆర్ఎస్ వరంగల్ డాక్టర్ ఏ,వెంకట్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ మే 18:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో అలంకానిపేట గ్రామంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. వెంకట్ రెడ్డి రైతులను యూరియా సిఫారసు మేరకే వాడాలని, రసాయన ఎరువులను విచక్షణ రహితంగా వాడకుండా భూమిని సంరక్షించాలని , పచ్చిరొట్ట ఎరువులను వేసుకోవాలని, రసాయనిక పురుగులు మరియు తెగుళ్ళ మందులను అవసరం మేరకే వినియోగించాలని నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు సేద్య విభాగ శాస్త్రవేత్త బి. మాధవి వరిలో అందుబాటులో ఉన్న మార్కెట్లో మంచి గిరాకీ ఉన్న వరి రకాల గురించి సాగునీటి ఆదా చేయడం మరియు పంట మార్పిడి గురించి వివరించారు ముఖ్యంగా నెక్కొండ మండల వ్యవసాధికారి ఎ. నాగరాజ్ పంట మార్పిడి గురించి , ఆయిల్ పామ్ సాగు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సి హెచ్ రఘుపతి , రైతులు , బిఎస్సి ఏజీ స్టూడెంట్స్ సుమన్ & క్రాంతి ప్రియ తదితరులు పాల్గొన్నారు.




## నూతన అధ్యక్షులకు అభినందనలు తెలిపిన మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 18:** షాద్‌నగర్ నియోజకవర్గంలో వివిధ మండలాల కు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్టీ బలోపేతం, ప్రజాసేవ, కాంగ్రెస్ సిద్ధాంతాల పరిరక్షణలో నూతన అధ్యక్షులు మరింత కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు.మీ నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతూ నియోజకవర్గంలో ప్రజలకు చేరువ కావాలని కోరుకుంటూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెరువుల ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 18:** చెరువుల, కుంటల అక్రమానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గంగపుత్ర, ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. సోమవారం ప్రజావాణిలో వారు వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. వారి వివరాలు తెలియజేస్తూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కంబాల చెరువును ఎల్లి మల్లయ్య అనే వ్యక్తి అర్ధరాత్రి శంషుద్దీన్ యొక్క ట్రాక్టర్లతో మట్టిని తెచ్చి చెరువును పూడుస్తున్న క్రమంలో ఆరోజు రాత్రి మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షులు సింగని అశోక్, మానుకోట గంగపుత్ర ఫిషర్మన్ సంఘం అధ్యక్షులు దేశ బోయిన రాధాకృష్ణ లు కంబాల చెరువు వద్దకు వెళ్లి అక్రమంగా మట్టిపోస్తున్న ట్రాక్టర్లను అక్కడే ఉన్న ఎల్లి మల్లయ్య తో మాట్లాడి కంబాల చెరువులో అక్రమంగా మట్టిని ఎందుకు పోస్తున్నామని మాట్లాడి అక్కడి నుంచి పంపించినట్లు తెలిపారు. అట్టి విషయమై జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫ్రియా చేసినట్టు తెలిపారు. ఫ్రియా చేసినవారిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సింగని అశోక్ కార్యదర్శి, పిల్లి దశరథం, మానుకోట గంగపుత్ర ఫిషర్మెన్ సంఘం అధ్యక్షులు దేశబోయిన రాధాకృష్ణ, సొసైటీ డైరెక్టర్ గురుమూర్తి నడిగడ్డ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొప్పు వీరన్న, కార్యదర్శి కోల నాగరాజు, మానుకోట గంగపుత్ర ఫిషర్ మెన్ సంఘం కోశాధికారి దేశబోయిన శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు నాగుల శివ, హనుమంతుని గడ్డ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుర్రం వెంకన్న, కార్యదర్శి పుచ్చ బాలకృష్ణ, తోట శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# గోర్ సిక్వాడి రాష్ట్రీయ గోర్ సేన ఆధ్వర్యంలో భవ్య దేవాలయం ప్రారంభోత్సవం





**తొలి అక్షరం/నెక్కొండ మే 18:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అజ్మీరా మంగ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గోర్ సిక్వాడి రాష్ట్రీయ గోర్ సేన ఆధ్వర్యంలో భవ్య దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. బావ్ సింగ్ మహారాజ్ అధ్యక్షతన 50 మంది మాలధారణ స్వాముల సమక్షంలో యజ్ఞాలు, ధాన్యవాసం, జలవాసం వంటి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పౌరాదేవి పీఠాధిపతులు కబీర్ దాస్ మహారాజ్, మోతీలాల్ మహారాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వచనాలు అందించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ మూడు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు విజయవంతంగా జరిగాయి.మంగళవారం ప్రాణ ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను బంజారా సంప్రదాయాల ప్రకారం నిర్వహించనున్నారు. తండా వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

